రాజకీయాలకి పెద్దాడ గుడ్‌బై

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ రాజకీయ నాయకుడు పెద్దాడ సుబ్బారాయుడు తన క్రియాశీలక రాజకీయాలకు బుధవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రాజకీయాలు వికృతరీతిలో పరాకాష్ఠకు చేరు కున్నాయని, 1984, 85 సమయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయ కుడిగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థాన అనంతరం కాకినాడలోని యూత్ కాంగ్రెస్‌లో జిల్లా విభజన కాంగ్రెస్‌లో ఉపాధ్యక్షుడి హోదాలో ఎందరో గొప్ప నాయకులతో కలిసి పనిచేశానని ఆయన తెలిపారు. భారత స్వాతంత్ర్యానంతం రెండు దశాబ్దాల పాటు దేశంలోనే స్వర్ణయుగాన్ని తలపించేవిధంగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగిందని, ఆ క్రమంలో ఎందరో గొప్ప నాయకుల అడుగుజాడల్లో తాను కూడా పయనించారని తెలిపారు. కాని ప్రస్తుత తరుణంలో రాజకీయాలు వికృత రీతిలో తయారయ్యాయని, వీటికి విసుగు చెంది వ్యక్తిగత కారణాలు, పార్టీ సంస్థాగత కారణాల రీత్యా 40 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానానికి స్వస్తి పలుకుతూ తన క్రియాశీలక రాజకీయాలకు, పదవులకు రాజీనామా చేస్తూ పార్టీ పిసిసి అధ్యక్షురాలికి రాజీనామా లేఖ పంపించినట్టు ఆయన తెలిపారు.

వైసీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర - రౌతులపూడి : మండలంలో రోజురోజుకీ తెలుగు దేశం పార్టీని వీడి వైయస్సార్ పార్టీలోకి చేరే వారి సంఖ్య పెరుగుతుంది. వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అంతేకాక వరుపుల సుబ్బారావు మీద ఉన్న అభిమానంతో మండలంలోని గిడజాం గ్రామము నుండి వరుపుల సుబ్బారావు సమక్షంలో వనిమిన వెంకటసత్యనారాయణ, వనిమిన వెంకటరమణ, వనిమిన రాజు, గొర్లి చంద్రరావు, గొర్లి వెంకటేశ్వరరావు, గొర్లి అప్పారావు, వనిమిన సుబ్బలక్ష్మి, వనిమిన గంగ భవాని, వనిమిన కామేశ్వరి, కానిరెడ్డి నాగేశ్వరరావు, బందారు వెంకటరమణ సుమారు 20 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వీరందరికి వరుపుల సుబ్బారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైయస్సార్ పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు, రౌతులపూడి సొసైటీ డైరెక్టర్ బందారు బైరాగి, బందారు సూరిబాబు, బందారు నాగు, రౌతు మూల వెంకటరమణ, పదాల ఆదిరావు, బండి విశ్వామిత్ర, బండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్లోబెల్ ప్రచారాలను నమ్మకండి : జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : సీఎం జగన్ దగ్గర నుంచి వైసీపీ అభ్యర్థి వరకు టీడీపీ అధినేత చంద్రబాబు పై గ్లోబల్ ప్రచారం నిర్వహిస్తున్నారని, వాటిని నమ్మవద్దని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీడీపీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద సొమ్ములు లేక ఇప్పటి వరకు బ్యాంకుల్లో నగదు జమకాలేదన్నారు. సొమ్ములు లేకే పెన్షన్లు ఆలస్యం అయ్యాయని, చంద్రబాబు ఎన్నికల కమిషనర్‌కు పిర్యాదు చేయడంతో పెన్షన్లు పంపిణి ఆలస్యం అయ్యిందనడంలో వాస్తవం లేదన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం వలంటీర్లను నిలుపుదల చేశారు కానీ, చంద్రబాబు పిర్యాదుతో వారిని ఆపలేదన్నారు. కేవలం వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని, పింఛన్లు పంపిణి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే 30వ తేదీన డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ చేసేవారన్నారు. చంద్రబాబు పిర్యాదు చేసినట్లు మీరు నిరుపించగలరా అని ప్రశ్నించారు. వైసీపీ చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని నమ్మవద్దని నెహ్రూ సూచించారు. ఈ సమావేశంలో తాళ్లూరు సర్పంచ్ శీలమంతుల వీరబాబు, టీడీపీ నాయకులు కొండబాబు, పాండ్రంకి రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర - జగ్గంపేట : బాల నేత్ర బంధు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. 760 మంది విద్యార్థులకు విజన్ టెస్ట్ నిర్వహించి, దృష్టిలోపం ఉన్న 110 మందికి కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డాక్టర్ అవినాష్ మహేంద్ర, పద్మశ్రీ అవార్డు గ్రహీత సంకురాత్రి చంద్రశేఖర్, జగ్గంపేట సీఐ లక్ష్మణరావు, జగ్గంపేట ఎస్సై నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను హెచ్ఎం టీవీఎస్ రంగారావు, సీఐ, ఎస్ఐ ఘనంగా సత్కరించారు.

లారీ కార్మికుల సమ్మె విరమణ

విశాలాంధ్ర - దేవరపలి : తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరులో జీతాల పెంపుదల కోసం సింగిల్ లారీలపై పనిచేస్తున్న కార్మికులు 12 రోజులుగా సమ్మె చేస్తున్నారు. నిరసన శిబిరం వద్ద వంట వార్పు కార్యక్రమం నిర్వహిస్తూ కార్మికులు టెంట్ వద్దే భోజనం చేస్తు, డ్యూటీలకు వెళ్లకుండా కొంతమంది సభ్యులు రాత్రిపూట కూడా గస్తీ తిరుగుతున్నారు. ఈ క్రమంలో బుధవారం సింగిల్ లారీ యజమానులు దుద్దుకూరులో చర్చలకు పిలిచారు. గత జీతాలపై వెయ్యి రూపాయలు మాత్రమే పెంచు తామని అన్నారు. క్వారీఅండ్ క్రషర్ యాజమాన్యం వారు గత జీతాలపై రూ.3400 పెంచడం విధితమే దానికి అనుగుణంగా సింగల్ లారీ యజమానులు కూడా వేతన ఒప్పందం జరపాలని. చర్చల్లో కార్మిక నాయకులు ఎస్కే మస్తాన్ ఆకాష్ తదితరులు యజమానులను కోరారు చర్చలు విఫలమై వాయిదాపడ్డాయి. ఈరోజు కార్యక్ర మానికి కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు గడ్డం రవీంద్రబాబు కుమార్ తమ మద్దతు తెలియజేశారు ఈరోజు చర్చల్లో పి బాజీ ఏడుకొండలు సత్యనారాయణ శ్రీను . రాజు .సతీష్ యజమానుల తరఫు జేష్ట సతీష్ పెనుగొండ రాజు, బాజీ, పోసి శివన్నారాయణ పాల్గొన్నారు

PUBLIC NOTICE

This Public Notice is given on instructions of my client **Kamuju Mohan,** Son of **Nagabhushanam,** Door No. 1-15, Kamujuvaripeta, Machavaram Village, Ambajipeta Mandal, Dr. BR Ambedkar Konaseema District, Andhra Pradesh.

My Client purchased the below schedule property from Perabattula Sai Krishna under Registered Sale Deed dated 08-03-2017 under Document No. 465/2017 in R.S. No. 243/3 an extent of 126.66 square yards site with RCC Building bearing Door No. 1-128 in Machavaram Village of Ambajipeta Mandal. Perabattula Sai Krishna purchased the same from Kamuju Satyanarayana and others under Registered Sale Deed dated 12-11-2015 under Document No. 2622/2015 of Ambajipeta Sub Registry. Original Link Document No. 2622/2015 was lost during his transit from his house to Ambajipeta for obtaining Photostar copies on 01-04-2024. Inspite of his best efforts he could not able to trace out it, but in vain.

Therefore this Public Notice is issued to all, that any body has custody of the said original lost documents/ claim/ right/ objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property, and the transaction will be proceeded with.

SCHEDULE

Ambajipeta Mandal, Machavaram Grama Panchayat, Machavaram Village, Zeroit Dry, R.S. No. 243/3 an extent of 126.66 square yards site with RCC Building bearing Door No. 1-28 bounded by:

EAST: House of Kamuju Subbamma.
SOUTH: Grama Panchayat Cement Road.
WEST: Zilla Parishat Road.
NORTH: Site of Kamuju Satyanarayana, Son of Thatayya.

With all easementary rights therein.

T.SANTHI KAMALA
Advocate, Amalapuram
Dr. BR Ambedkar Konaseema District
Cell: 7013665313

ధాన్యం సేకరణపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం వ్యవసాయ అధికారి కార్యాలయంలో బుధవారం మండలంలోని కొనుగోలు సిబ్బంది, వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు రబీ-23-24 ధాన్యం సేకరణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డీడీఏ హరి మాట్లాడుతూ, గురువారం నుండి ప్రారంభిస్తున్నామని, అని రైతులకు బయట మద్దతు ధర లేని పక్షంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మార్వో జె చిరంజీవి మాట్లాడుతూ, సిబ్బంది ఎలక్షన్ కోడ్ అనుసరిస్తూ జయప్రదం చేయాలని తెలిపారు. మండలం ఏవో సద్గురుమూర్తి మాట్లాడుతూ 90 రోజులు సిబ్బంది రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు తోడ్పాటు అందించాలని కోరారు.

ఎన్నిలక నిర్వహణలో అధికారుల పాత్ర కీలకం

కలెక్టర్ జె. నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు స్టాటిక్ సర్వైలెన్స్ టీం(ఎస్ఎస్‌టీ), ఫ్లయింగ్ స్క్వాడ్ టీం (ఎఫ్ఎస్‌టీ), వీడియో సర్వైలెన్స్ టీం(వీఎస్‌టీ)ల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె నివాస్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ బృందాల పనితీరు, సీజర్ మ్యానేజ్మెంట్, ఎంసీసీ, సీ- విజిల్ యాప్ ఫిర్యాదులు వాటి పరిష్కారం అంశాలపై బుధవారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జే నివాస్ జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, వివిధ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎస్ఎస్, ఎఫ్ఎస్టీ, వీఎస్టీ బృందాల పాత్ర కీలకమైదన్నారు. ఈ బృందాలు సమన్వయంతో పనిచేసి తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని కలె క్టర్ స్పష్టం చేశారు. సీజర్ మ్యానేజ్ మెంట్, ఎన్ని కల ప్రవర్తనా నియమావళి ఇతర అంశా లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా బృందాలు సమిష్టిగా తనిఖీలు నిర్వహించి ధైర్యంగా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలి పారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ సీజర్ మ్యానేజ్ మెంట్‌లో సీజర్ రిపోర్టు సక్రమంగా నమోదు చేయాలన్నారు. పోలీసులు, ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ బృందాల ఎన్నికల ప్రక్రియపై సమిష్టిగా తనిఖీలు నిర్వ హించాలన్నారు. ఎక్కడా కూడా రాజకీయ పార్టీలతో ఆరోపణలకు తావు లేకుండా అధికారులు పనిచేయాలని ఎస్పీ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ యంజేవీ భాస్కర్‌రావు, ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, ఇతర జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పొన్నాడకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం వైఎస్ఆర్సిపి అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ బుధవారం ఉప్పూడి, పెనుమల్ల, బంటుమిల్లి, లక్ష్మీవాడ గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దారి పొడవునా పొన్నాడకు ప్రజల నుంచి గన స్వాగతం లభించింది. మహిళలు పెద్ద ఎత్తున హారతులు పట్టి దీవించారు. ఇంటింటా వెళ్లి ఆయన ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా లక్ష్మీవాడ గ్రామంలో సర్పంచ్ చొల్లంగి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీష్‌ను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి మూడోసారి గెలిపిస్తే మరిన్ని సేవలు అందిస్తానని, గ్రామాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటిసి నేల కిషోర్, చైర్మన్ కాశి బాలమునుకుమారి, సర్పంచులు గంటి వెంకట సుధాకర్, వంకా ఏడుకొండలు, గుత్తుల వెంకట సత్యనారాయణ, జిల్లా వైసీపీ నాయకులు ఉచిల రవి కుమార్, సంసాని నాగేశ్వరరావు, సానబోయిన నాగేశ్వరరావు, పాలెపు ధర్మారావు, నల్ల రాంబాబు, గిడ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : భారతఎన్నికల సంఘం 2011 సంవత్సరం నుండి క్రమబద్ధమైన ఓటర్ విద్య ఎన్నికలలో భాగస్వామ్యం(స్వీప్) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, ప్రస్తుత ఎన్నికల్లో దివ్యాంగ ఓటర్ల సౌలభ్యం కోసం కల్పించిన వసతులపై అవగాహన పెంపొందించడం ఓటర్ల నమోదు శాతాన్ని ప్రోత్సహించనున్నట్టు దివ్యాంగుల ఎన్నికల నోడల్ అధికారి బీవీ రమణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్థానిక నియో జకవర్గ పరిధిలోని నాలుగు మండలాల పరిధిలోని దివ్యాంగులతో సమావేశం నిర్వహించి ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదఫా ఎన్నికలలో దివ్యాంగుల ఓటింగ్ కొరకు సాక్ష్యం యాప్ రూపొందించి దివ్యాంగులకు ఓటింగ్‌కు అవసరమైన రిక్వైర్మెంట్స్‌ను ఈ యాప్‌లో నమోదు చేసి రిటర్నింగ్ అధికారి వారికి సమర్పించాలి, ఆయా వసతులను సమకూర్చి నిష్పక్ష పాతంగా నిర్భ యంగా ఓటు హక్కు వినియోగించుకొని వెసులు బాటును కల్పిస్తారని అన్నారు. రిటర్నింగ్ అధికారి వి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ హోమ్ కోటింగ్ విధానానికి కేంద్ర ఎన్నికల సంఘం నాంది పలికిందని, ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థలో రాజ కీయ పార్టీలకు ఒక ముఖ్యమైన స్థానం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు వినియోగించుకోవడం ముఖ్యమని, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు ఆన్లైన్, ఆఫ్లైన్ మార్గాలతో పాటు బీఎల్వోల ద్వారా ఓటు వివరాలు తెలుసుకుని, తప్పనిసరిగా ఇంటి నుండి ఓటింగ్‌కు అర్హులను గుర్తించి ఫారం-12డీ ద్వారా హోం ఓటింగ్ అను మతి ఇస్తారన్నారు. ఎన్నికలు జరిగే మే 13వ తేదీని దృష్టిలో ఉంచుకొని హోం ఓటింగ్ కోసం ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 22 వరకు ఫారం 12డి దరఖాస్తులను అందించి ఆసక్తి ఉన్నవారిని గుర్తించి హోం ఓటింగ్ అవకాశాన్ని కల్పించడం జరుగు తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఎం దుర్గారావు దొర మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్లు దివ్యాంగుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రాజమండ్రి అభివృద్ధే ప్రధాన ధ్యేయం

విశాలాంధ్ర - రాజమహేంద్ర వరం :నగర ప్రజలందరికీ నచ్చే విధంగా తమ మ్యానిఫెస్టోను రూపొం దించామని, కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టోను ఆశీర్వదించిన విధంగానే తమ మ్యానిఫెస్టోను ఆశీర్వదిస్తారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 37వ డివిజన్ లలితానగర్‌లోని బోధి స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజమహేంద్రవరం సిటీ నియో జకవర్గానికి సంబంధించి తాను ఎమ్మెల్యే అయిన తరువాత చేపట్టబోయే అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమం, రక్షణ కోసం తీసుకునే చర్యలతో రూపొందించిన ఐదు అంశాల మ్యానిఫెస్టోను టీడీపీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో తాము పరిశీలించి ప్రజలకు అవసరమైన అంశాలతో రూపొందించిన రాజమండ్రి సిటీకి సంబంధించిన మేనిఫెస్టోను ప్రజల ముందుకు తీసుకు వచ్చామన్నారు. మీడియా సమావేశం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి జామి సత్యనారాయణ, నగర అధ్యక్షులు వై శ్రీను, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, తెలుగు యువత నగర కమిటీ అధ్యక్షులు ఉర్లంకల లోకేష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ, నగర బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి శ్రీనివాస్, అంగన్‌వాడీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి వెలుగు కుమారి, బాషా లిమ్రా, సత్యనారాయణ పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - అనపర్తి : హోమ్ ఓటింగ్ కేటగిరిలో ఉన్న ఓటర్లను గుర్తించి సంబంధిత అంగీకార పత్రం పొందామని, దీనిపై తీసుకోవలసిన జాగ్రత్తలు, విధి విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన అవసరమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అనపర్తి ఆర్వో ఎం.మాధురి పేర్కొన్నారు. బుధ వారం స్థానిక ఎంపీడీవో ఆవరణలో ఉన్న నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హోమ్ ఓటింగ్‌పై నోడల్ అధికారులు, సూపర్వై జర్, బి ఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధురి మాట్లాడుతూ 85 ఏళ్ల వృద్ధులు, 40 శాతం దివ్యాంగులు నుంచి ఫారం 12డి ద్వారా అంగీకార పత్రం తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 1149 మంది 85 ఏళ్లు పైబడిన వ్యక్తులు ఉండగా దివ్యాంగ ఓటర్లు 2675 మంది ఉన్నట్లు మాధురి తెలిపారు. ఫారం 12 డి తీసుకున్న వ్యక్తుల ఇంటి వద్దకు పోలింగ్ సిబ్బంది వచ్చి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు మాధురి సూచించారు.

పండుటాకుల నిరీక్షణ ఫలించింది

విశాలాంధ్ర - సీతానగరం : సచివాలయాల వద్ద బారులు తీరిన పెన్షన్ లబ్దిదారులు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల వద్ద బుధ వారం ఉదయం నుంచి పెన్షన్ లబ్దిదారులు పడిగాపులు కాశారు. ప్రభుత్వం నుండి పెన్షన్ నగదు మధ్యాహ్నంకు అధికారుల ఖాతాలలో జమ కాగా నగదును సంబంధిత బ్యాంకుల నుండి మధ్యాహ్నం 2 గంటలకు తీసుకొని సుమారు సాయంత్రం 3 గంటలకు పింఛన్ పంపిణీ ప్రారంబించారు. పెన్షన్లు పంపిణీ చేస్తారని ఎండని లెక్క చేయకుండా ముసలి ముతకా లబ్దిదారులు సచివాలయాలకు చేరుకొని నిరీక్షించారు. సచివాలయల వద్ద ఏర్పాట్లు అంత అంత మాత్రంగా ఉండడంతో లబ్దిదారులు ఇబ్బందుల పడ్డారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ పెన్షన్ పంపిణీని ఉమ్మడి కూటమి పార్టీల నాయకులు పరిశీలించారు. చినకొండేపూడి గ్రామ సచివాలయంలో టీడీపీ నాయకుడు కాద్రు శేఖర్ సజావుగా జరుగుతుందో లేదని పరిశీలించారు.

ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వండి

జిల్లా కలెక్టర్‌కి ఎస్‌టీయూ వినతి

విశాలాంధ్ర - కాకినాడ : 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా అంగవైకల్యం, మెడికల్, మెటర్నటీ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు కోరారు. 1.దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు, చంటి పిల్లల తల్లులు, ప్రెగ్నెంట్ మహిళలకు, 58 సంవత్సరముల నిండిన ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి తప్పించాలని 2. మహిళా ఉపాధ్యాయినులకు వారు పనిచేసే నియోజకవర్గంలోనే ఎన్నికల డ్యూటీ వేయాలని 3. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులకు కాకినాడ జిల్లా పరిధిలోనే ఎన్నికల డ్యూటీ వేయాలని 4. ఎన్నికల సామాగ్రి తీసుకునేటప్పుడు, తిరిగి అందజేసినప్పుడు పీఓ లకు హమాలీలను ఏర్పాటు చేయాలని 5. ఎన్నికల ముగిసిన వెంటనే సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన నేపథ్యంలో బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. కావున పై అంశాలను పరిశీలించి పరిష్కరించమని ఎస్‌టియు కాకినాడ జిల్లా శాఖ పక్షాన కోరారు. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోర్తా శ్రీనివాస్, కుసుమంచి కాశీ విశ్వనాథ్ రాష్ట్ర నాయకులు పివి సత్యనారాయణ రాజు, శ్రీను, పాము శ్రీను, జిల్లా నాయకులు రామకృష్ణ, ఐవీ శ్రీనివాస్, మహేష్, శ్రీకాంత్, సత్యనారాయణ, ఆనందరెడ్డి, మణికంఠ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - సామర్లకోట : విలువలతో కూడిన విద్యకు క్రమశిక్షణ తోడైతే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ సాధిస్తారాని స్థానిక ట్రైనీ డీఎస్పీ సాయి ఈశ్వర యశ్వంత్, మండల విద్యా శాఖధికారులు శివరామ కృష్ణయ్య, పి పుల్లయ్య అన్నారు. సామర్లకోట పట్టణంలోని వివేకానంద హైస్కూల్‌లో స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ సరోజినీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిధులుగా ట్రైనీ డీఎస్పీ యశ్వంత్, ఎంఈవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక పాఠశాలలో విద్యార్థులు సాధిస్తున్న ఉత్తమ ఫలితాలను చూస్తే ఉపాధ్యాయ సిబ్బంది పడుతున్న కష్టం అర్ధ మవుతుందన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, క్రీడలు, కళల పట్ల విద్యా ర్థులను ప్రోత్సాహస్తున్న తీరు అభినందనీయం అన్నారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

బీసీలే టీడీపీకి వెన్నెముక

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు, కొడవలి, చెందుర్తి, చిన్న జగ్గంపేట గ్రామాలకి చెందిన బీసీ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే వర్మ జయహో బీసీ కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ బీసీలకు ఉన్న అనుమానాల్ని సందేహాలను నివృత్తం చేశారు. పొత్తులో భాగంగానే మన సీటు పోయిందని, ఈ సీటు జనసేనకిచ్చారని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం పొత్తులో భాగం గా మనమంతా కూడా జనసేనకు పని చేసి, పవన్ కళ్యాణ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని బీసీ సోదరులందరికీ వర్మ పిలుపునిచ్చారు. బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలాంటి వారని, మనం అందరం మన జెండా కట్టుకొని మన కండువా వేసుకుని సైకిల్ ఎక్కి ప్రచారం చేసి గ్లాస్‌కి ఓటేస్తాం అని తెలియజేశారు. తెలుగుదేశం, జనసేన కలిసి ఓట్లు వేస్తే వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీపీ అధ్యక్షులు శంకర్ గౌడ్, జేఎస్పీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, మల్లిపూడి వీరబాబు, కొల్లి బాబురావు, బేతా సీతారాం, బాబు, మురళి, మట్ల శీను, బొనబోయిన శివ, సత్తిబాబు పాల్గొన్నారు.

హైగ్ రెస్టారెంట్ యజమాని పల్లవికి స్విగ్గీ మహిళా పారిశ్రామిక పురస్కారం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడకు చెందిన హైగ్ మల్టిక్యూసిన్ రెస్టారెంట్ యజమాని కాకిలేటి పల్లవికి స్విగ్గీ మహిళ పారిశ్రామికవేత్తల ప్రతిభా పురస్కారం లభించింది. ఈ మేరకు స్విగ్గీ ఆధ్వర్యంలో ఆమె మార్పు- ప్రాంతీయ విస్తరణ అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్విగ్గీ 'షీ ది చేంజ్' ప్రారంభోత్సవంలో కాకిలేటి పల్లవిని సత్కరించి అవార్డు ప్రధానం చేశారు. స్విగ్గీ ఈ చొరవ భారతదేశంలో మహిళా వ్యవస్థాపకతను జరుపుకున్న క్రమంలో "షీ ది చేంజ్"ను ప్రారంభించిందని స్విగ్గి గ్రూప్ సీఈఓ శ్రీహర్ష మెజెటీ, ఫుడ్ మార్కెట్‌ప్లేస్ సీఈఓ రోహిత్ కపూర్ తెలిపారు. భారతదేశంలోని ఆహార పానీయాల పరిశ్రమ ప్లాట్‌ఫారమ్‌లో రూ.50,000 కంటే ఎక్కువ స్త్రీలు నిర్వహించే రెస్టారెంట్‌లతో, ప్రతి రెస్టారెంట్‌లో సగటున ఆరుగురు ప్రత్యక్ష ఉద్యోగులు పనిచేస్తున్నందున, సుమారు మూడు లక్షల ఉద్యోగాలను సృష్టించగలరని అంచనా వుందన్నారు. ఈ వ్యాపారవేత్తల పరివర్తన సామర్థ్యాన్ని స్విగ్గీ విశ్వసించిందన్నారు. దేశ జీడీపీలో మూడు శాతం వాటా కలిగిన ఆహారం పానీయాల రంగానికి ఇది వారి సహకారం ప్రారంభం మాత్రమే అన్నారు. ప్రధానమంత్రి 'నారీ శక్తి' దార్శనికతకు అనుగుణంగా, శ్రామికశక్తిలో మహిళల చేరికను ప్రోత్సహించడంలో దాని పాత్రకు కూడా ఈ చొరవ ప్రశంసలు అందుకుందన్నారు. ఇది ఆహార, పానీయాల పరిశ్రమలో మహిళా వ్యవస్థాపకతను గుర్తించడం జరుపుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సందర్భంగా సత్కార గ్రహీత పల్లవిని పలువురు అభినందించారు.

రాజీనామాల బాటలో వలంటీర్లు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : టీడీపీ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాక్యలకు మనస్తాపం చెంది తాళ్ళపూడి మండలంలోని వలంటీర్లు రాజీనామాల బాట పట్టారు. వైసీపీ ప్రభుత్వం తమకు సేవ చేసే అవకాశం కల్పించిందని, గౌరవ వేతనంతో నడిచే ఈ మేరకు వలంటీర్ వ్యవస్త పట్ల చిన్న చూపు, తమను విధులు నుంచి తొలగించి వేయాలని, ఎలెక్షన్ కమిషన్ పేరుతో అనేక ఆంక్షలు అడ్డంకులుకు గురి చేస్తున్న నేపథ్యం లో మండలంలోని మలకపల్లి గ్రామ వలంటీర్లు బుధవారం మూకుమ్మడిగా రాజీనామా చేసి తమ రాజీనామాలను ఎంపీడీఓకు అందచేశారు.

వైసీపీకి భారీ షాక్

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. కొవ్వూరు మండల పరిషత్ అధ్యక్షులు సీనియర్ వైసీపీ నాయకులు కాకర్ల సత్యనారాయణ (నారాయుడు) రేపు చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేర నున్నారు. సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉన్న నారాయుడు మాజీ ఎమ్మెల్యే కృష్ణ బాబు తో కలిసి వైసిపి పార్టీలో చేరారు. అప్పటి నుండి వైసీపీలోనే ఉన్న కాకర్ల సత్యనారాయణ పెండ్యాల అచ్చిబాబు ఆహ్వానం మేరకు చంద్రబాబు సమక్షంలో తిరిగి టిడిపి గుటికి చేరుతున్నారు. పార్టీ అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు తీసుకుని టీడీపీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

విద్యాసంస్థల సమస్యలపై స్పందించే పార్టీలకే మద్దతు

ఎయిడెడ్ కాలేజెస్ అండ్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : సొసైటీ చట్టం కింద ఏర్పాటు అయ్యే ప్రైవేటు విద్యాసంస్థలకు విద్యుత్ బిల్లుల కమర్షియల్ కేటగిరి 2 నుండి క్యాటగిరి 7లోకి మార్చాలని, జీఎస్టి బిల్లులను తొలగించాలని, ట్రేడ్ లైసెన్సులను తొలగించాలని, విద్యా సంవత్సరం నిర్వహణ కాల పరిమితిని ఐదు సంవత్సరాలకు పెంచాలని తదితర పెండింగ్ సమస్యలపై స్పందించే పార్టీలకే తమ సంఘం మద్దతు ఉంటుందని రాజమహేంద్రి అన్ ఎయిడెడ్ కాలేజెస్ అండ్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశంలో అసోసియేషన్ నాయకులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి, తేజస్ స్కూల్ పి. కళ్యాణ్ రెడ్డి, మెగా జూనియర్ కాలేజ్ సిహెచ్. గంగాధర చౌదరి, ఆదిత్య విద్య సంస్థలు ఎస్.పి. గంగిరెడ్డి, సోబా పబ్లిక్ స్కూల్ సురేష, ప్రగతి విద్యాసంస్థలు సుంకర మురళి, అక్షర శ్రీ స్కూల్ నాగరత్నం, రమేష్, సూర్యదీప్ స్కూల్ భాస్కర్ తదితరులు మాట్లాడారు. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కొంతకాలంగా విద్యవ్యవస్థ లో పరిపాలనపరమైన నిర్ణయాల్లో సమన్వయం కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ మ్యానిఫెస్టోల్లో తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పార్టీలకే తమ సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. పీ కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల విద్యా సంస్థలపై దాడులు పెరుగుతున్నాయని ఆసుపత్రులకు ఉన్న విధంగా ప్రైవేట్ విద్యా సంస్థలకు కూడా రక్షణ చట్టాన్ని తీసుకు రావాలని, ఎల్కేజీ, యూకేజీ తరగతుల నిర్వహణకు అనుమతులు ఇవ్వాలని, డిగ్రీ కళాశాలలకు ఐదు సంవత్సరాలకు గుర్తింపు పెంచాలని, ఫైర్ సర్టిఫికెట్ మినహాయింపు జి ప్లస్ టు భవనాలకు ఇవ్వాలని, విద్యా సంస్థల అనుమతులకు ప్రభుత్వ సర్టిఫికెట్స్ ఐదు సంవత్స రాలకు పెంచాలని కోరారు. విద్యార్థులకు ఒత్తిడి తగ్గించే విధంగా గ్రేడింగ్ సిస్టంను ప్రవేశ పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

జగన్‌కు ఓటు అడగే హక్కు లేదు

- రావులపాలెం ప్రజాగళం సభలో చంద్రబాబు

విశాలాంధ్ర - రావులపాలెం : మద్య నిషేధం హామీ అమలు చేయని జగన్‌కు ప్రజలను ఓటు అడగే హక్కు లేదని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. కొత్తపేట అసెంబ్లీ టీడీపీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌లను పరిచయం చేసి వచ్చే ఎన్నికల్లో వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మద్య నిషేధం హామీ గాలికి వదిలేసి నాసిరకం మద్యం ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారన్నారు. ప్రజలు జగన్‌ను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం డ్రగ్స్ కేంద్రంగా మార్చేసిందన్నారు. తాను వాలంటీర్లకు వ్యతిరేకం కాదని వాళ్ళు రాజకీయాలు చేయడాన్ని వ్యతిరేకిస్తానని అన్నారు. వాలంటీర్లు తటస్థ వైఖరితో పనిచేయాలన్నారు. అయితే ఈ ప్రభుత్వం వారిని వైసీపీ కార్యకర్తలుగా తయారు చేసిందన్నారు. రాష్ట్రంలో 1.24 లక్షల మంది పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, రెండు రోజుల్లో లబ్దిదారులందరికి పెన్షన్లు ఇవ్వొచ్చని కానీ నేడు జగన్ మరో డ్రామాకి తెర లేపారన్నారు. దేశంలోనే ఎక్కువ అప్పు ఉన్న రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అన్నారు. అయితే ఇక్కడ వ్యవసాయ రంగం, ఇరిగేషన్ కు తీవ్ర అన్యాయం చేసారన్నారు. రైతులు, రైతు కూలీలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. గిట్టుబాటు ధర, సక్రమంగా సాగునీరు అందక ఇక్కట్లు పడుతున్నారన్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర ధవళేశ్వరం బ్యారేజి కట్టారని ఆయనను గుండెల్లో పెట్టుకున్నారన్నారు. గోదావరి జలాలతో దేశానికి అన్నం పెట్టిన గోదావరి జిల్లాల రైతులు నేడు చితికి పోయిన పరిస్థితి ఉందన్నారు. అన్ని క్లియరెన్సులతో 72 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసామని, తాము అధికారంలో ఉంటే 2020కి పూర్తి చేసి 3వ పంటకు నీరు ఇచ్చే వాళ్ళమన్నారు.

సామాజిక పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు

విశాలాంధ్ర-పెదపాడు: జిల్లాలో బుధవారం మధ్యాహ్నం నుంచి సామాజిక పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని జడ్పీ సీఈవో కె. సుబ్బారావు తెలిపారు. బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెదపాడు బ్రాంచిని ఆయన సందర్శించి సచివా లయాలకు

పెన్షన్ నగదు బట్వాడాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బ్యాంకుల నుంచి నగదు తీసుకొనే ప్రక్రియ ప్రారంభమైం దన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సచివాలయాల వద్ద షామియానాలు, తాగునీరు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఎటువంటి ఇబ్బంది లేకుండా మధ్యాహ్నం నుంచి పెన్షన్ పంపిణీకి సంబంధిత అధికారులతో సమన్వయం చేశామన్నారు.

ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-నరసాపురం : కుల,మత, ప్రాంత, వర్గ పార్టీ భేదం లేకుండా అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్సీపీకే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.

బుధవారం మండలంలోని ఎల్‌బి చర్ల గ్రామంలో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో ప్రసాదరాజు తనయుడు శ్రీ కృష్ణంరాజు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో పెన్షన్లు ఇంటి వద్దకే అందించే వాళ్ళమని ఎలక్షన్ పేరుతో టిడిపి ఎండలో వృద్ధులు సచివాలయానికి రప్పిస్తున్నారని అన్నారు. ఎన్నికలలో సహకరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మెంటు మస్తాన్, దొంగ మురళి, వైఎస్ఆర్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించండి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని గెలిపించి మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని చింతల పూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని పట్టెన్నపాలెం

గ్రామంలో విజయ రాజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. మూడో తేదీ వచ్చినా ఇంకా పింఛన్లు రాలేదని వృద్ధులు, వికలాంగులు వివిధ రూపాల్లో పెన్షన్ తీసుకుంటున్న వారంతా విజయరాజు వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఒకటో తేదీన 6 గంటలకు వాలంటీర్లు తమ ఇంటికి వచ్చి పెన్షన్ ఇచ్చే వారని, ఈసారి మాత్రం తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వృద్ధులు వాపోయారు. ఈ సందర్భంగా విజయ రాజు మాట్లాడుతూ పేదలంటే పడని చంద్రబాబు అండ్ కో కు ప్రతి ఒక్కరూ బుద్ధి చెప్పాలని, మీ బాధలు తీర్చాలంటే జగనన్నకు మాత్రమే సాధ్యమవుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నా టి.బాబ్జీ, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు,వైసీపీ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాలకు మౌలిక వసతులు

విశాలాంధ్ర -భీమవరం: ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు సమకూర్చడానికి తమ వంతు సాయమందిస్తామని ఉద్దరాజు అనందరాజు ఫౌండేషన్ అధ్యక్షులు ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు అన్నారు. కళాశాలలో కంప్యూటర్స్, లాబ్ తదితర వసతులు కల్పించడానికి సాయమందించాలని కళాశాల ప్రతినిధులు, శ్రీ

విజ్ఞాన వేదిక ఆనంద ఫౌండేషన్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద ఫౌండేషన్ చైర్మన్ విశ్వనాథరాజు, జోగి ఆనంద్ వర్మ విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని కళాశాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఉద్దరాజు అనందరాజు ఫౌండేషన్ కళాశాలకు విద్యా ప్రోత్సాహం అందివ్వడానికి ముందుకురావడం అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతం, అధ్యాపకులు ఎస్. ధనుంజయ, నరసింహమూర్తి, పి.అమూల్యరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ఓ ఫలితాలలో శ్రీ చైతన్య విజయకేతనం

విశాలాంధ్ర - ఏలూరు : అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో మిక్కిలి ప్రతిభ కనపరిచిన ఏలూరు రీజియన్ శ్రీ చైతన్య స్కూల్స్ విద్యార్థులకు, తల్లి దండ్రులకు ప్రత్యేక అభినందన సభ స్థానిక విద్యానగర్ శ్రీ చైతన్య క్యాంపస్‌లో నిర్వహించి సత్కరించా మని శ్రీచైతన్య స్కూల్స్,ఏలూరు, పాలకొల్లు రీజియన్

ఏజిఎం పార్థసారథి తెలిపారు. ఈ అభినందన సభలో ఏలూరు రీజియన్ శ్రీ చైతన్య స్కూల్స్‌లో గ్రాండ్ ప్రైజెస్ లాప్ టాప్స్, టాబ్స్ ప్రత్యేకమైన బహుమతులను గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీ సూర్య చక్ర వేణి గారు (జిల్లాచైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ఏలూరు.) వారి చేతుల మీదుగా తల్లితండ్రుల బహుమతి ప్రదానం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థి అభివృద్ధి దశలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని, వారి మనోభావాలు మారితే విద్యార్థుల అభివృద్ధి ప్రగతి పథంలో ఉంటుందన్నారు.మొత్తం విద్యార్థులు 6732 పాల్గొనగా అందులో ఏలూరు రీజియన్ నందు గ్రాండ్ ప్రైజెస్ 5 లాప్టాప్స్, మొదటి బహుమతులు 9 ట్యాబ్స్, స్పెషల్ ప్రైజెస్ 29, కన్సలేషన్ ప్రైజెస్ 342, మరియు సెకండ్ ప్రైజెస్11, థర్డ్ ప్రైజెస్ 8, ఫోర్త్ ప్రైజెస్14, ఫిఫ్త్ ప్రైజెస్ 24 మొత్తంగా 442 మంది ప్రైజెస్ సాధించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు రీజియన్ రీజనల్ ఇన్‌చార్జి సిహెచ్ ఉదయ భాస్కర్, అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు ఏలూరు రీజియన్ శ్రీ చైతన్య స్కూల్స్ ప్రిన్సిపల్స్, అకడమిక్ ఇన్‌చార్జిలు, ప్రైమరీ ఇన్‌చార్జిలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పింఛన్లపై వైసీపీ దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

విశాలాంధ్ర- తణుకు : ఫింఛన్ల విషయంలో వైసిపి నాయకులు దొంగాట ఆడుతున్నారని తణుకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ మండిపడ్డారు. సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పింఛన్లు

అందించే వెసులుబాటు ఉందని ఆయన వివరించారు . అయినప్పటికీ ఆ విధానాన్ని తుంగలో తొక్కి ప్రజలు సచివాలయానికి రావాల్సిందే అని పట్టు పట్టడం వైసిపి నేతల మూర్ఖత్వానికి ఉదాహరణ అన్నారు. తెలుగుదేశం కానీ చంద్రబాబు నాయుడు కానీ పింఛన్లను ఇంటికి పంపించాలనే కోరుకుంటున్నారని ఆరిమిల్లి రాధాకృష్ణ స్పష్టం చేశారు. ఈ విషయంలో టిడిపి మీద చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలవర వెంకటకృష్ణ, తణుకు మున్సిపల్ మాజీ చైర్మన్ పరిమి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

హెలిప్యాడ్ స్థలం పరిశీలన

విశాలాంధ్ర-నరసాపురం: నారా చంద్రబాబు నాయుడు హెలికాప్టర్ ల్యాండింగ్ ప్రదేశాన్ని టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు పరిశీలించారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5 వ తేదీన నరసాపురానికి రానున్నారు. ఆ రోజు నరసాపురం మండలంలోని సీతారాంపురం గ్రామంలో స్వర్ణాంధ్ర కళాశాలలో 2 గంటలకు హెలి ప్యాడ్‌లో దిగుతారు. అనంతరం ర్యాలీగా పట్టణం చేరుకొని అంబేద్కర్ సెంటర్ లో 3 గంటలకు ప్రజాగళం సభలో పాల్గొంటారని రామరాజు తెలిపారు. అనంతరం పాలకొల్లు సభకు వెళ్తారు.

నేటి నుండి అంగన్వాడీలకు ఒంటిపూట బడులు

విశాలాంధ్ర-పాలకోడేరు : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి స్కూళ్లకు 4వతేదీ నుండి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఉత్తర్వులు అందినట్టు ఆకివీడు సిడిపిఓ వాణి విజయరత్నం తెలియజేశారు. గత వారం అంగన్వాడీల ఒంటి పూట బడుల విషయమై విశాలాంధ్ర వారిని ఫోన్ లో సంప్రదించగా తమకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదని తెలియజేశారు. ఇప్పుడు అంగన్వాడికి సంబంధించిన ఒంటి పూట బడుల నిర్వహణకు సంబంధించిన ఉత్తర్వులు రెండు రోజుల క్రితం అందినట్టు ఈనెల నాలుగో తేదీ నుంచి అమల్లోకి వస్తున్నట్టు ఆమె తెలిపారు. దీనికి సంబంధించి పాలకోడేరు మండలం అంగన్వాడి సూపర్వైజర్ పార్వతిని ఫోన్లో సంప్రదించగా మండలంలో మొత్తం 66 అంగన్వాడి కేంద్రాలు, మూడు మినీ అంగన్వాడి కేంద్రాలు ఉన్నట్టు తెలిపారు. మే నెల చివరి వారం వరకు పనిచేస్తాయని అన్నారు.

మహిళా సాధికారతకు తెలుగుదేశం పెద్ద పీట

విశాలాంధ్ర-తణుకు : తెలుగుదేశం పరిపాలన చేసిన ప్రతిసారీ మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి ఆరిమిల్లి కృష్ణ తులసి గుర్తు చేశారు. అప్పట్లోనే డ్వాక్రా మహిళలని, డ్వాక్రా గ్రూపుల్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఆర్థిక సహాయం అందించారని ఆమె వివరించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మరోసారి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని తెచ్చుకుందామని ఆమె పిలుపునిచ్చారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ తరుపున సతీమణి కృష్ణ తులసి బుధవారం పట్టణం లోని 28, 29 వార్డులలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కృష్ణ తులసి మాట్లాడుతూ మహిళా లోకంలో టిడిపి జనసేన బిజెపి కూటమికి మంచి స్పందన కనిపిస్తోందని వివరించారు. అనేక ఇళ్ల దగ్గర చాలామందికి పెన్షన్లు తీసివేసారని ఆమె అన్నారు. అర్హులకి పింఛన్లు తీసివేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, పశ్చిమగోదావరి జిల్లా టిఎన్ టియుసి అధ్యక్షులు గండి రామకృష్ణ, తణుకు మాజీ కౌన్సిలర్లు కొప్పాలి ఇందిరాదేవి, గండి వరలక్ష్మి, కొమ్మిరెడ్డి రమాదేవి, తామరపు రమణమ్మ ,కాకిలేటి సత్యవాణి ,తణుకు రేవతి ,పితాని సత్య దేవి, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంగళ హారతులతో సారధికి స్వాగతం

విశాలాంధ్ర - చాట్రాయి : మంగళ హారతులతో మోటార్ సైకిల్ ర్యాలీతో ఉత్సాహపూరిత వాతావరణంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సారధికి మర్లపాలెంలో ఘన స్వాగతం పలికారు. చాట్రాయి మండలం మర్లపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సారధికి మర్లపాలెం గ్రామం ఊరు బయట నుండి యువకులు మోటార్ సైకిల్ ర్యాలీతో స్వాగతం పలికి గ్రామంలోకి తీసుకొని రాగా మహిళలు ఎదురేగి మంగళహారతితో స్వాగతం ఇచ్చారు. అనంతరం జరిగిన సభలో సారధి మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలుతోందన్నారు. నిరంతరం తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. సర్పంచ్ ముల్లంగి చిట్టిబాబు మాట్లాడుతూ పంచాయతీకి వచ్చిన డబ్బులు కూడా రాష్ట్ర ప్రభుత్వం అక్రమ పద్ధతిలో తీసుకోవడం వల్ల గ్రామంలో సరైన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ చాట్రాయి మండల అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ప్రతి నెల వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తున్న పింఛన్లు, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయం సిబ్బందితోనే పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో మండలంలో అన్ని సచివాలయాల వద్ద వృద్ధులు వితంతువులు వికలాంగులు పింఛన్ల కోసం బుధవారం ఉదయం నుంచి పడి కాపులు పడ్డారు. మండలంలో మొత్తం పదివేల 590 మంది లబ్ధిదారులకు పింఛన్లు అంద చేయవలసి ఉండగా బుధవారం మధ్యాహ్నం నుండి బ్యాంకులలో నగదు 65 శాతం జమ కావడం జరిగిందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మూడు రోజులపాటు సచివాలయాల వద్ద పింఛన్లు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో అశోక్ కుమార్ తెలిపారు. డి ఎల్ డి ఓ రాజు బయ్యనగూడెం, పరింపూడి, సచివాలయాలను సందర్శించారు.

లక్ష రూపాయలు సీజ్

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : కారులో రసీదులు లేకుండా తీసుకు వెళు తున్న లక్ష రూపాయలను సీజ్ చేసినట్లు చెక్ పోస్ట్ ఇన్చార్జి టి నికిల్ మధు తెలిపారు. బుధవారం ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వద్ద ఎన్నికల తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇతనికీలలో తెలంగాణ



రాష్ట్రం నుండి ఆంధ్రాకి తీసుకువస్తుండగా గుర్తించి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఇతనిఖిలలో జీలుగుమిల్లి ఎస్ఐ వి చంద్రశేఖర్ ,ఎస్ఐబిఎస్ఐ శేఖర్ బాబు, ఏఎస్ఐ సోమరాజు, వీఆర్వోలు లాల్ పాషా,రహీం సిబ్బంది సుధాకర్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

పొలాలు ఉన్నా... ఆదాయం సున్నా

కొల్లేరు రైతుల ఆందోళన

విశాలాంధ్ర - నిడమర్రు: తమ తల్లిదండ్రుల పేరుపై కొల్లేరులో భూములు ఉన్నాయని వాటిని వ్యవసాయం చాలా సంవత్సరాలు చేశామని ఆ తర్వాత అనేక ప్రకృతి వైపరీత్యాలు వలన పంటలు పండటానికి ఇబ్బంది కరంగా మారిందని ఆనాటి నుండి ఎన్నో ఇబ్బందులు పడుతూ వ్యవసాయం సాగుచేసినా పంట చేతికి అందేది కాదని అందరూ చిన్న సన్న కారు రైతులు మని నిడమర్రు రైతులు నిడమర్రు తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడున్న మా అందరికీ కొంత భూములు ఉన్నాయని, ఎన్నో ఏళ్ల నుండి నిరుపయోగంగా ఉందని ఈమధ్య వ్యవసాయం చేయాలని గట్లు వేసేందుకు ప్రయత్నించగా ఫారెస్ట్ వారు ప్రవేశించి మా అందరి పొలాలు అయిదవ కాంటూరులో ఉందని ఫారెస్ట్ డిపార్ట్మెంట్

అధికారులు అన్నారని పేర్కొన్నారు. ఈ భూములు మావి అని వారితో వాదించగా కొల్లేరులో ఈ ప్రాంతంలో చుట్టుపక్కల ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వచ్చిన రైతులతో చర్చలు జరిపి చెరువులుగా కాకుండా వ్యవసాయానికి పనికి వచ్చే విధంగా మూడు అడుగులు ఎత్తు వెడల్పు గట్టిగా వేసుకొని తవ్వుకుని వ్యవసాయం సాగు చేసుకోవాలని రైతులతో డి.ఎఫ్ఓ అన్నారని దీనికి రైతులు వైపు నుండి అనేక సంవత్సరాలుగా ఉప్పునీరు పడి వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా నిరుపయోగంగా ఖాళీగానే ఉందని గడ్డి తూడు మొలిచి అడవిలా పెరిగి వ్యవసాయానికి పనికి రాకుండా పోతున్నదని రైతులు చెప్పగా అందుకు ఫారెస్ట్ ఆఫీసరు వారి మూడు అడుగులు గట్టు వేసుకొనుటకు అంగీకరించినట్లు చెప్పి ఆ తరువాత కొల్లేరు రైతులపై రెవెన్యూ, ఫారెస్ట్, పోలీసు కలసి బైండోవర్ కేసులు పెట్టారని ఎమ్మార్వో ఆఫీసుకి రమ్మని పిలిచారని రైతులు అన్నారు. పూళ్ళ, పల్లపూరు,చెట్టినపాడు, ఆగడాలలంక, సింగారాయికోట,కొల్లేటి కోట, గ్రామాలలో కొన్ని వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమించి చెరువులుగా తవ్వుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోట్ల రూపాయలు ఆదాయవనరులు కూడబెట్టుకొని సంపన్నులయారని, వారిపై రెవెన్యూ, పోలీసు , ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కేసులు పెట్టడం లేదని కేవలం వ్యవసాయం చేసుకునే సన్న చిన్నకారు రైతులమీద మాత్రమే కేసులు నమోదు చేస్తున్నారని. ఇప్పుడు రైతులపై కేసులు పెట్టడం తగదని వారుకోరారు.

సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-ఏలూరు: టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీ కే ఎం) విడుదల చేసింది. ఎ -ఎస్ యువీ విభాగంలోకి కంపెనీ రీ-ఎంట్రీని గుర్తుచేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు సాంకేతికతలను కలిగి ఉందని టీకేఎం ప్రతినిధి చెప్పారు. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ 1.0 లీ టర్బో, 1.2 లీ పెట్రోల్ ఈ - సీ ఎన్ జీ ఎంపికలలో అందుబాటులో ఉంటున్నారు. 1.0 టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో అందుబాటులో ఉంటున్నారు. తద్వారా పవర్ పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్లకు వైవిధ్యమైన ఎంపికను అందిస్తుంది. 1.2 లీ పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్ (ఐ జీ ఎస్)లో వస్తుంది. 1.2 లీ ఈ- సీ ఎన్ జీ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన టొయోటా కిర్లోస్కర్ మోటర్ యొక్క ఎండి టొయోటా మోటర్ కార్పొరేషన్ (టీ ఎం సీ రీజినల్ హెడ్ మసకాజు యోషిమురా మాట్లాడుతూ, " భారతీయ మార్కెట్ ఎల్లప్పుడూ తమకు చాలా ముఖ్యమైనదన్నారు. కొత్త ఆవిష్కరణ పై టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, "పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ పవర్ ప్యాక్డ్ పనితీరు, అత్యుత్తమ శ్రేణి ఇంధన సామర్థ్యం మరియు అద్భుతమైన బాహ్య రూపాన్ని మిళితం చేసిందన్నారు. 6 ఎయిర్‌బ్యాగ్‌లతో కూడిన భద్రతా ఫీచర్లు, హిల్ హోల్డ్ అసిస్ట్‌తో వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్ %ు% ఇతర అధునాతన ఫీచర్‌లతో పాటు రోల్ ఓవర్ మిటిగేషన్ సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తాయి" అని అన్నారు.

ప్రశాంతంగా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలోను మండలంలోనూ వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆయా సచివాలయాల వద్ద బుధవారం నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణలో వేగంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ నెల 6 వ తేదీ వరకూ పింఛన్ల పంపిణీ జరుగుతుందని ఎవరూ కంగారు పడవద్దని అధికారులు చెబుతున్నారు. ఎటూ కదలలేని బెడ్ రీడెన్లు, దివ్యాంగుల ఇళ్లవద్దకు సచివాలయ సిబ్బంది వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారని ఎంపిడిఓ కే.వి.ప్రసాద్ తెలిపారు. మండలంలోని లక్కవరంలో బుధవారం రాత్రి 7 గంటల వరకు 70 శాతం పింఛన్లు పంపిణీ చేశామని లక్కవరం పంచాయతీ ఈఓ పగడం నాగేశ్వరరావు తెలిపారు.

70 వేల ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగిస్తాం

విశాలాంధ్ర-టి నరసాపురం: సార్వత్రిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తామని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు అన్నారు. టి నరసాపురం మండలంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రైతులు, మహిళలు కూటమి వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలరాజు నియోజక వర్గానికి ఏమీ చేయలేదన్నారు. బాలరాజు ఓడిపోతానని వచ్చిన సమాచారం మేరకు తన భార్యను ఎన్నికల్లో నిలబెడుతున్నాడని ఆయన తెలిపారు. ఎవరు నిలబడ్డా తన గెలుపు ఖాయమని, గెలవకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే 50 ఏళ్లు దాటిన వారికి 4వేలు పింఛను, మూడు గ్యాస్ బండలు ఉచితం వంటి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడపా నాగరాజు, మధ్యాహ్నపు పెంటారావు, జట్లా సత్యనారాయణ, పూనెం ఆదిత్య, మాండ్రు రాంబాబు, నవీన్ తదితరులు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.లక్ష నగదు స్వాధీనం

విశాలాంధ్ర-భీమడోలు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న క్రమంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజక వర్గంలో అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు

ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి ,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె.ఖాజా వలి వెల్లడించారు. బుధవారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా లక్ష రూపాయలను సీజ్ చేసినట్లు తెలిపారు. నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

రాజకీయ పార్టీల ప్రకటనలు, సమావేశాలు పరిశీలన

విశాలాంధ్ర భీమవరం: వివిధ టీవీ ఛానల్స్ లో రాజకీయ పార్టీలకు సంబంధించి ప్రకటనలు, సమావేశాలు, ర్యాలీలను క్షుణంగా పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి జిల్లాకు సంబంధించి వివిధ రకాల టివి చానల్స్‌లో ప్రసారమయ్యే ప్రకటనల నిమిత్తం ముందస్తు గా ఎం సి ఎం సి కమిటీ ఆమోదం పొందాలన్నారు. పెయిడ్ న్యూస్‌కు సంబంధించి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (యం సి యం సి) ఆధ్వర్యంలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. జిల్లాకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రచారాలు, ప్రకటనలు నిమిత్తం నిర్ణిత ఫార్మట్‌లో తేదీ,సమయం,ఏ ఛానల్,ఏ పార్టీ వంటి వివరాలను తయారు చేసి యం సి యం సి కమిటీ నోడల్ అధికారికి అందజేయాలన్నారు. కమిటీ పరిశీలించి అనుమతి ఇవ్వడం జరుగు తుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు పెయిడ్ న్యూస్ ని సంబంధిత పార్టీల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ వచ్చిన అనంతరం అభ్యర్థుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రామాలకు మౌలిక వసతులు

విశాలాంధ్ర - కలిదిండి: అవినీతికి తావు లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందించి అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కలిదిండిలో గుడ్ మార్నింగ్ కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించి, సుస్థిర అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. ఏ గడపగడపకు వెళ్ళిన ప్రతి ఒక్కరు తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపి జనసేన పార్టీలకు చెందిన 100 మంది సర్పంచి మసిముక్కుల మారుతి ప్రసన్న, నామాన హరీష్ ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కనకదుర్గా రాణి, ఎంపీటీసీ నీలి సుమన్, పిఎసిఎస్ చైర్మన్ వడుపు రామారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎన్. వెంకటేశ్వరరావు, ఐనాల బ్రహ్మాజీ, నంబూరి శ్రీదేవి, సాన మీనా సరస్వతి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.77,700 నగదు స్వాధీనం

విశాలాంధ్ర-ఉంగుటూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న క్రమంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం లో అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఉంగుటూరు నియోజక వర్గ ఎన్నికల అధికారి ,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె.ఖాజావలి వెల్లడించారు. బుదవారం నిర్వహించిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీల్లో 77,700 రూపాయల నగదు గుర్తించి స్వాధీన పరచుకున్నారన్నారు.నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

విధుల నుంచి తొలగింపు

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు నియోజకవర్గ ఫ్లయింగ్ స్క్వాడ్ వీడియో గ్రాఫర్ గా విధులు నిర్వహిస్తున్న పామర్తి నాగరాజును ఈ నెల 2వ తేదీ నుండి విధుల నుంచి తొలగించినట్లుగా దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

సంక్షేమాభివృద్ధిని గుర్తించండి

విశాలాంధ్ర - పెద్దాపురం : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ప్రజా బలం వెన్నుదన్నుగా నిలుస్తుందని, రాష్ట్రంలో జరిగిన సంక్షేమాభివృద్ధిని ప్రజలు గుర్తించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఓటేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు కోరారు. విజయ సంకల్పయాత్ర పేరిట ఎమ్మెల్యే అభ్యర్థిగా బుదవారం మండలంలోని దివిలిలో

ఇంటింటికి వెళ్ళి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ నాయకులు నరాలశెట్టి త్రినాథ్, సర్పంచ్ శ్రీనివాస్: ఉపసర్పంచ్ విజ్జపురెడ్డి రమేష్, ఎంపీటీసీ భద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానుద్దేశించి దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి. సంక్షేమ పథకాలను గుర్తెరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఓటెయ్యాలని ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలుసుకున్నారు. మీలో ఒక్కడిని.. స్థానికుడిగా నియోజకవర్గ ప్రజలకు పరిచయస్తుడైన నాకు జగనన్న ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమిచ్చారు ప్రతీ ఒక్కరూ నన్ను ఆదరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని దొరబాబు కోరారు. ప్రజా సంక్షేమ పథ స్థానికంగా ప్రజా సమస్యలపై పూర్తి అగాహన ఉందని నియోజకవర్గ ప్రజలు ఆదరించి స్థానికుడినైనా నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్ ఓటేసి గెలిపించాలని దొరబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘరావు, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ గోపు మురళి, కనపర్తి చీమదొర, గోలి రామారావు, కరణం భాను, పెంటా విజయ్కుమార్, బీపెల్లి పండు. కురిమెళ్ల లోవరాజు, సుందరెడ్డి రాజు, కనపర్తి బావి, వాసిరెడ్డి శ్రీనివాస్ నాగబోయిన రాజుబాబు. లక్కాకుల నానాజీ, కుంచే వెంకన్న, జిల్లా మోహన్, చేదులూరి చెల్లారావు, వట్టికూటి రాజ్కుమార్, మెండి శ్రీను, కుంచే అమరావతి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పోలీసు బలగాల ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర - అమలాపురం : జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎస్పీ యస్. శ్రీధర్ అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు, సమస్యాత్మక గ్రామాలలో అమలాపురం సబ్ డివిజన్ కాట్రేనికోన పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లగరువు, సాపివారిపేట, బలుసుతిప్ప, వడ్డీవారిపేట గ్రామాలలో స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల విషయమై ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకొనుటకు ప్రజలకు భరోసా కల్పిస్తున్నామన్నారు.

యానదుల సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - సీతానగరం: ఎనదుల సమస్యలు పరిష్కారం చేస్తాం అని జనసేన వీర మహిళ తోట ప్రత్యూష దేవి. మండలంలో పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని రామ చంద్రపురం గ్రామంలో జనసేన మహా పాదయాత్ర నిర్వహించారు. దీనిలో భాగంగా మీ ఏనాధులు పేటలో పాదయాత్ర చేస్తున్న ప్రత్యూష దేవికి యానాదులు తమ సమస్యలను మొరపెట్టుకున్నారు. ఐదు సంవత్సరాలుగా తమకు ఇళ్ల స్థలాలు గాని కనీసం నీటి సౌకర్యం గాని కల్పించడంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రత్యూష దేవి మాట్లాడుతూ పేదల పెన్నిధి పేదలకు కొండంత అండ అని చెప్పుకునే అధికార పార్టీ వైఎస్ఆర్సిపికి ఈ పేదవాళ్లు సమస్యలు కనపడడం లేదని దుయ్యబట్టారు. మా కూటమి పార్టీ అధికారంలోకి రాగానే ఈ సమస్యలన్నింటిని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ కోసం తికమకపడుతున్న వృద్ధులు

విశాలాంధ్ర - నల్లజర్ల : పింఛన్ల పంపిణీ ఆలస్యం కావడంతో నవీపేటలోని వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే అందే పింఛన్, మూడు రోజులైనా అందకపోవడంతో అవ్వతాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయానికి వెళ్లి పింఛన్‌ను తెచ్చుకోలేమని, అధికారులే ఇంటింటికీ వచ్చి పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. పింఛన్ డబ్బులతో టిఫిన్ చేసేవారు కాఫీ తాగేవారు మందులు వేసుకునేవారు , మందులు కొనుక్కునేవారు అట్లాంటిది ఈరోజు మందులు కొనుక్కోవడానికి ఉదయాన్నే టిఫిన్ చేయడానికి కూడా లేక ఎంతో అవస్థలు పడుతున్నామని వాపోతన్నారు. ఈ పండు టాకులు పెన్షన్ ఇపుడు ఎలా ఇస్తారోనని, వృద్ధులు ఎదురు చూస్తున్నారు.

కలిసికట్టుగా క్యాన్సర్‌ను జయిద్దాం

అవగాహనా సదస్సులో వైద్య నిపుణులు

విశాలాంధ్ర - నల్లజర్ల:లి : ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిపై అందరం కలిసికట్టుగా పోరాడి విజయం సాదిద్దామని వంగాయగూడెం క్యాన్సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు ప్రజలతో మమేకమై ప్రతిజ్ఞ చేయించారు. బుధవారం నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జరిగిన క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సులో డాక్టర్ ఎం.చంద్రం, డాక్టర్ ఎస్.కె.అక్బర్ భాషా పాల్గొని ప్రధాన ప్రసంగం చేశారు. క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, క్యాన్సర్ అంటే ఏమిటి, ఎందుకు వస్తుంది వివరించారు. మానవ శరీర భాగాల్లో వచ్చే క్యాన్సర్ గురించి వివరిస్తూ, నోటి క్యాన్సర్, గొంతు కేన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, జీర్ణాశయ క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, కాలేయం క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్, మూత్రపిండాల క్యాన్సర్, చర్మపు క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, గర్భాశయపు ముఖద్వార క్యాన్సర్, గర్భకోస క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, రక్తపు క్యాన్సర్, పురుషాంగపు క్యాన్సర్, మెదడు క్యాన్సర్, ఇలా ఇన్ని రకాల క్యాన్సర్ లు ఉన్నాయన్నారు. క్యాన్సర్ వ్యాధిని ఎలా నిర్ధారిస్తారు, చికిత్సా విధానాలు గురించి తెలియజెప్పారు. ముఖ్యంగా, క్యాన్సర్ వ్యాధిపై అవగాహన వుంటే ఖచ్చితంగా నూటికి నూరుశాతం క్యాన్సర్ వ్యాధిని జయించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, ఆసుపత్రి వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీలకు 'పవర్' కట్

విశాలాంధ్ర - రాజోలు : విద్యుత్ బకాయిలు చెల్లించలేదని రాజోలు నియోజకవర్గంలోని పలు గ్రామ పంచా యతీలకు మూడు రోజు లుగా విద్యుత్ సరఫరా నిలిపివేసారు. పంచాయతీ కార్యాలయాలలో విద్యుత్ సరఫరా ఆపి వేయడంతో పంచాయతీ కార్యాలయాల్లో పలు కార్యకలాపాలు సైతం నిలిచిపోయాయి. పలు చోట్ల సిబ్బంది ఉక్కపోతతో విధులు నిర్వహి స్తున్నారు. రాజోలు, మలికిపురం, సఖినేటి పల్లి మండలాలలో సుమారు 30 వరకు మేజర్ పంచాయతీలతో పాటు మైనర్ పంచాయతీలలో విద్యుత్ సరఫరా నిలిపివేసారు. పలు పంచా యతీలో సిబ్బంది లేకా కాలి కుర్చీలతో దర్శనమిస్తున్నాయి. కేంద్రప్ర భుత్వం నుంచి వచ్చిన నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం తీసేసుకుంటే, కనీస వసతులు కల్పించేందుకు రూపాయి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో విద్యుత్ బిల్లులు ఎట్లా చెల్లించాలని సర్పంచులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

ఇఫ్తార్ విందులో కూటమి అభ్యర్థులు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ మెయిన్ రోడ్ నందు జామియా మసీద్ కమిటీ వారు నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ పార్లమెంటరీ జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు కఠిన ఉపవాసములు చేస్తున్న ముస్లిం సోదరులకు అల్లా కృప కటాక్షాలు కలగి, కాకినాడ నగర ప్రజలకు అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పేర్కొన్నారు. జామియా మసీద్ కమిటీ అధ్యక్షులు ఎస్ ఇజాజుద్దీన్, ఎస్కే బాబులు, తాజుద్దీన్, ఎస్కే రహీం, ఎస్‌కే అలీషా, ఎండి మసూద్, గబ్బర్ సింగ్, ఎండి అన్సర్, ఎండి ఖాన్, ఎండి కాజా, కసుమూరు పాల్గొన్నారు.

ఎన్నికలవేళ.. భలే పసందైన భోజనం

విందుల ఏర్పాటులో నిమగ్నమైన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఎన్నికలు వస్తున్నాయంటే నాయకులు ఓట్లు కోసం ఎన్నో తంటాలు పడుతూ ఉంటారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు తాయిలాలు, డబ్బు పంపిణీ పరిపాటి. కానీ ఈసారి వైసీపీ నాయకులు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కులాల పేరున విం దులు, వినోదాలకు తెర లేపారు. భోజనాలు పేరుతో ఆయా వర్గాలను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా వేదిక ఏర్పాటు చేసి రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ఓట్లు వేసి జగన్ను మళ్ళీ సీఎం చేయా లని, ముమ్మిడివరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌ను మూడోసారి గెలిపించి మంత్రిగా చూడాలనివైసీపీ నాయకులు ఓటర్లకు హిత బోధ చేస్తున్నారు. ఇతర సామాజిక వర్గాలకు కూడా గ్రామాల్లో విందు భోజనాలు ఏర్పాటు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ఈ భోజనాలు తంతు ఎన్నికల నిబంధనలు విరుద్ధం కావడంతో ఖర్చు అంతా అభ్యర్థి పైన పడుతుందని పార్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "ఇండస్ట్రియల్ ఆటోమేషన్"

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో 2024, ఏప్రియల్ 3 మరియు 4 తేదీలలో కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం మరియు టెక్నెక్స్, ఐఐటి, వారణాసి వారి సంయుక్త ఆధ్వర్యంలో "ఇండస్ట్రియల్ ఆటోమేషన్ - పిఎల్‌సి, ఎస్‌సిఎడిఎ" అనే అంశంపై వర్క్షాప్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సయ్యద్ యమ్‌డి అసదూర్ రెహమాన్, కార్పోరేట్ ట్రైనర్, టెక్నిక్స్, ఐఐటి, వారణాసి వారు విచ్చేసారని, కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ, సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించడంలో తమ కళాశాల ఎప్పుడూ ముందుంటుందని, వాటి ద్వారా విద్యార్థులు అనేక సాంకేతిక నైపుణ్యాలను, నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలియజేసారు. అనంతరం ముఖ్య అథిదిగా విచ్చేసిన సయ్యద్ యమ్‌డి అసదూర్ రెహమాన్ మాట్లాడుతూ, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో నేడు, రేపు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆటోమేషన్ నేర్చుకోవడం ద్వారా కలిగే నూతన అవకాశాలను, ఉపయోగాలను వివరించారు. ఆటోమేషన్ రంగంలోని నూతన, ఆధునిక మెళకువలను విద్యార్థులకు తెలియచేస్తూ, వారితో సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్మెంట్ ఎంవి హరనాధ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, ప్రిన్సిపాల్ డా కె సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డా జి నరేష్, వివిధ విభాగాధిపతులు, కో ఆర్డినేటర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ల సమ్మె విరమణ

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో గత పది రోజులుగా తమ తమ జీత బత్యాల కోసం లారీ డ్రైవర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిపురపు మదనమోహన్ రెడ్డి వారి డిమాండ్లను పరిశీలించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించినట్లు లారీ యూనియన్ అధ్యక్షులు కొడమంచిలి నాగరాజు అన్నారు. రెడ్డి నిమ్మరసం ఇచ్చి సమ్మెను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ , వైస్ ప్రెసిడెంట్ దేవరపల్లి రవి, సెక్రెటరీ కర్రి రవి, గంపల రమణ, ట్రెజరర్ కొప్పాక అనింద్రబాబు, పిలిపె దుర్గారావు, ముప్పిడి వరప్రసాద్, ఇందుగుమిల్లి రాజు, కొడమంచిలి శేఖర్, కండెల్లి రమేష్, ముళ్ల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకున్న పింఛన్‌దారులు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : అవ్వా, తాతలకు ప్రతి నెలా ఒకటో తరికొన ఇవ్వాల్సిన పింఛన్లు ఎట్టకేలకు భుదవారం సాయంత్రం నుండి పంపిణీ ప్రారంభించారు. పింఛన్లు రాకపోవడానికి, ఆలస్యం అవ్వడానికి కారణం తెలుగుదేశం పార్టీ ఏ కారణమంటూ వైకాపా వర్గాలు చేసిన ఆరోపణలకు బుధ వారం సాయంత్రం తో తెర పడింది. ఎట్టకేలకు బుధ వారం మధ్యాహ్నం వరకు బ్యాంకు ఖాతాలోకి డబ్బు జమ కాలేదు. పెన్షన్ దారులు పంచాయతీ కి రావటం మొదలుపెట్టారు. ఎట్టకేలకు తాళ్ళపూడి మండలంలో మధ్యాహ్నం నుండి పింఛన్ల పంపిణీ ప్రారంభం కావడంతో అవ్వా తాతల కళ్ళల్లో ఆనందం కనబడింది.

రాగోలపల్లిలో ఛత్రపతి వర్ధంతి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది శివాజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు శివాజీ గురించి విద్యార్థులకు వివరించారు.

9,386 మందికి పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని 9386 మంది లబ్దిదారులకు గాను రూ.2 కోట్ల 84 లక్షల రూపాయల పింఛను సొమ్ము విడుదల కాబడినదని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ పింఛనుల పంపిణీ కార్యక్రమం 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు అన్ని గ్రామ సచివాలయములలో జరుగునని తెలియ జేశారు. వికలాంగులకు, ముసలివారికి వారికి స్వయంగా ఇంటింటికి వెళ్ళి అందజేయుదురని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఇఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

పింఛన్ల కోసం క్యూ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని సచివాలయాల వద్ద వృద్ధులు, వికలాంగులు పింఛన్ల కోసం క్యూ కట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పంపిణీకి నగదు విడుదల చేయడంతో సచివాలయ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు ద్వారా పంపిణీ చేసే ప్రక్రియను బుధవారం మధ్యాహ్నం నుండి ప్రారంభించారు. దీంతో ఆయా సచివాలయాల వద్దకు పింఛన్ దారులు చేరుకుని క్యూ కట్టారు.

వైసీపీ నుంచి 300 మంది టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక నగర పంచాయతీ పరిధిలో 20వ వార్డుకు చెందిన 300 మంది వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఉమ్మడి కూటమి అసెంబ్లీ అభ్యర్థి వరుపుల సత్యప్రభ సమక్షంలో వీరు టీడీపీలో చేరారు. స్థానికంగా జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలోకి వచ్చిన వారికి ఆమె టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కూటమి విజయానికి కృషి చేయాలని అన్నారు. వైసిపి పేదల పెన్షన్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తుందని ఆమె ఆరోపించారు. మద్యం షాపుల వద్ద కాపలా నిర్వహించేందుకు సచివాలయం సిబ్బందిని, ప్రభుత్వ ఉద్యోగులని పెట్టినప్పుడు నేడు అదే సచివాలయం ఉద్యోగులను ప్రతి ఇంటికి పంపించి పెన్షన్ పంపిణీ చేసేందుకు ఎందుకు వెనకాడుతున్నారని అన్నారు. టిడిపి పార్టీ పై బురద జల్లేందుకే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నట్లు ఆమె ఆరోపించారు. ఈకార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, ఎంపిపి గొల్లపల్లిబుజ్జి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపాలకృష్ణ, పెంద్ర శ్రీను, కోనాలా వెంకటరమణ, యండగుండి నాగబాబు, ఎర్రా బాలకృష్ణ, జ్యోతుల పెదబాబు, పసల సూరిబాబు, పెంటకోట మోహన్, బిజెపి ఇంచార్జ్ గంటా బాలు దొర, బిజెపి టౌన్ నాయకులు రెడ్డి లోవరాజు, బిజెపి కురాకుల రాజు మరియు టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీయుపి స్కూల్లో ఫేర్‌వెల్

విశాలాంధ్ర - నల్లజర్ల : నవీపేట గ్రామంలో ఎంపీయుపి స్కూల్ విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. 8వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 9వ తరగతి మరొక స్కూల్‌కు వెళ్ళవలసి ఉంది. కొద్ది రోజుల్లో 8వ తరగతి పూర్తి చేసుకుని స్కూల్ నుండి 9వ తరగతిలోనికి అడుగుపెట్టడానికి చిన్ననాటి నుండి చదువుకున్న స్కూలును విడిచి వెళుతున్న కారణంగా విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు, ఎనిమిదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు ఇంతవరకు మేము ఎంపీ యూపీ స్కూల్ నవీపేట లో చదువుకున్నాము ఈ స్కూల్లో మేము ఎన్నో విషయాలు మా జీవితానికి అవసరమైనవి నేర్చుకున్నామని మాస్టర్లు కూడా ఎంతో చక్కగా బోధించారని క్రమశిక్షణతో కూడిన గౌరవం, ఎలా ప్రవర్తించాలో ఈ స్కూల్లో ఎన్నో నేర్చుకున్నాము అని అన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

విశాలాంధ్ర - కాకినాడ, యానం : యానాం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే యానాంలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వి వైద్య లింగం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైధిలింగం ఆయన బృందం ఎన్నికల ప్రచార భేరీ యానాంలో మోగించేందుకు యానాం చేరుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఆయన మాజీ ముఖ్యమంత్రి వి నారాయణ స్వామి, ఎమ్మెల్యే వైద్యెనాథన్, పెద్ద సత్య పేరుమాళ్లు, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి ఎం పల్లంరాజు ఎమ్మెల్యే అభ్యర్థి రుద్రరాజు, రాజారపు మహేష్‌తో కలిసి ఆయన యానంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం బాలయోగి స్టేడియం ఎదురుగా ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నారాయణస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్ షోలో వైద్యలింగం మాట్లాడుతూ యానంలో నిరుద్యోగు యువతకు ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి కోసం వలసలు పోతున్నారని విమర్శించారు. పుదుచ్చేరితోపాటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే యానాం నియోజకవర్గం లో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు అలాగే యానాం అభివృద్ధికి ఆయన చేయనున్న పనుల గురించి వివరించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ మల్లాడి సత్తిబాబు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్థాని దినేష్, స్థానిక నాయకులు కాటంశెట్టి రామమూర్తి, దవులూరిపతి, చక్రవర్తి, బీరాస్వామి, విళ్ల చిన్ని శ్రీవారి, బంగారం శ్రీధర్, రామకృష్ణ, ప్రసాద్ రాజు, మున్నా, గణేష్, జాను తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల వద్ద పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర - కరప : మండలంలోని 17 సచివాలయాలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని ఎంపీడీవో కే అప్పారావు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం ఈనెల ఆరవ తేదీ వరకు కొనసాగుతుందని బుధవారం మొదటి రోజు కనుక 20% పెన్షన్ పంపిణీ పూర్తి చేయడం జరిగింది అన్నారు. రోగులకు, నడవ లేని వికలాంగులకు స్వయంగా ఇంటికి తీసుకువచ్చి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ముమ్మిడివరం కాంగ్రెస్ అభ్యర్థిగా ధర్మారావు

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాట్రేనికోనకు చెందిన పాలెపు ధర్మారావును ఎంపిక చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ప్రకటించిన జాబితాలో ధర్మారావు పేరు ఉండటం విశేషంగా చెప్పుకోవచ్చు. ఈ అభ్యర్థిత్వం కోసం పదిమంది వరకు పోటీ పడ్డారు. ముఖ్యమంత్రి జగన్‌తో పేరుతో పిలిపించుకునే పరిచయం ఉన్న ధర్మారావు ఇటీవల ఎమ్మెల్యే సతీష్‌తో విభేదించి వైఎస్ఆర్ పార్టీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ధర్మారావు గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున కాట్రేనికోన జడ్పిటిసిగా ఎన్నికయ్యారు. తర్వాత ధర్మారావు ఎంపీటీసీ సభ్యులుగాను, విద్యా కమిటీ చైర్మన్ గాను, మత్స్యకార సంఘం నాయకులుగా సేవలు అందించారు. ఈ సందర్భంగా బుధవారం కాట్రేనికోనలో ఆయన స్వగృహం వద్దావిలేకరులతో మాట్లాడుతూ తనను గెలిపిస్తే నియోజవర్గంలోని ప్రధానంగా రోడ్లు వంతెనలు పక్కా గృహాలు సమస్య తీరుస్తానని హామీ ఇచ్చారు. తనకు కాంగ్రెస్ టిక్కెట్టు ఇప్పించిన పార్టీ అధ్యక్షురాలు షర్మిల, నాయకులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గపరాజులకు ధర్మారావు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయి

విశాలాంధ్ర - రాజోలు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మరోసారి వైకాపా పార్టీని గెలిపిస్తాయని రాజోలు వైకాపా అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. బుధవారం సోంపల్లి గ్రామంలో వైకాపా గ్రామశాఖ అధ్యక్షుడు కొంబత్తుల బాలయోగి అధ్యక్షతన జరిగిన వైకాపా, కార్యకర్తల సమావేశానికి గొల్లపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా జగన్ రెండవసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు జగన్‌తోనే సాధ్యమని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధిలా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాస్ రావు, కూనపురెడ్డి రాంబాబు, తెన్నేటి కిషోర్, బొమ్మిడి వెంకటేష్, తిరుమాని రాజు, కట్టా సత్యనారాయణ, బుంగ జ్యోతి, చింతా కొండాలమ్మ, ఇంజేటి పండు, బందారు కాశి, నల్లి సురేష్ మట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని లబ్ధిదారులకు ఇబ్బందుల లేకుండా పింఛన్లు పంపిణీ చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పెద్దాపురం ఎంసీసీ కన్వీనర్, ఎంపీడీఓ జి ఉషారాణి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉషారాణి మాట్లాడుతూ అన్ని పంచాయతీల వద్ద పింఛన్ల పంపిణీకి సంబంధించి లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు సుమారు 40 శాతం పంపిణీ ప్రక్రియ పూర్తియ్యిందన్నారు. మండలంలో సుమారు 11962 మంది లబ్దిదారులకు గాను తొలిరోజు 4911 మందికి పింఛన్లు అందజేయడం జరిగిందని ఎంపీడీఓ ఉషారాణి తెలిపారు. అనంతరం జె తిమ్మాపురం, కట్టమూరు గ్రామాల్లో కొంతమంది లబ్దిదారులకు ఆమె చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు.

నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ యస్ శ్రీధర్, ఐపీఎస్, ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నాటు సారాను నిర్మూలించేందుకు గాను కొత్తపేట సబ్-డివిజన్, డిఎస్‌పి, కెవి రమణ పర్యవేక్షణలో రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలో, ఆత్రేయపురం పోలీస్ స్టేషన్, సబ్-ఇన్స్పెక్టర్ యస్ శ్రీనివాసు వారి సిబ్బంది సహాయంతో అంకంపాలెం గ్రామ శివారున అక్రమంగా నాటు సారాయి కలిగి ఉన్న అంకంపాలెం గ్రామానికి చెందిన మానే మంగ అనే మహిళను అదుపులోకి తీసుకుని అతను వద్ద నుండి 5 లీటర్ల నాటు సారాయిని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి, కొత్తపేట కోర్టునకు రిమాండ్‌కి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ శ్రీనివాసు తెలిపారు.

ఉపాధ్యాయులు ఓపికతో వ్యవహరించాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మినర్వా ప్రాంగణంలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూకేజీలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మినర్వ విద్య సంస్థల చైర్మన్ ముత్యాల మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్‌బి చౌదరి, మినర్వా విద్య సంస్థల ఫౌండర్ డీవీఎస్ రమేష్ రాజు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ముత్యాల మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్‌బి చౌదరి మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రీ ప్రైమరీ దశ చాలా ముఖ్యమైనదని వివరిస్తూ దానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు చాలా ఓపికతో వ్యవహరించాలని తెలియ జేశారు. అదేవిధంగా ఫౌండర్ డివిఎస్ రాజు రమేష్ మాట్లాడుతూ చిన్నపిల్లల మదిలో తలెత్తే సందేహాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చాలా ఓపికగా నివృత్తి చేయాలని అలా చేస్తే వారిలో నైపుణ్యాలను మెరుగుపడతాయని తెలియజేస్తూ వారి ప్రశ్నలకు విసుగు చెందకుండా వారి సందేహాలను నివృత్తి చేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. చివరగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్లిఖార్జున్, వైస్ ప్రిన్సిపాల్ మట్టపర్తి లక్ష్మణ్ కుమార్, భార్గవి, స్టెల్లా,పిటి శ్రీనివాస్, శివ పార్వతి, హసిత, లలిత, నీరజ పాల్గొన్నారు.

జనసేనకు శెట్టిబత్తుల రాజీనామా

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమలో జనసేనకు గట్టి దెబ్బ తగిలింది అమలాపురంలో కరుడు గట్టిన దళిత జన సైనికుడు అమలాపురం ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు తీవ్రమైన ఆవేదన మధ్య బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి నమ్మినబంటు అయిన రాజబాబు జనసేన ఏర్పాటు నుండి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా సేవలందించారు. ఆయన పనితీరును గుర్తించి పవన్ రాజబాబుని అమలాపురం ఇంచార్జిగా నియమించారు. అదే ఆయనకు శాపంగా మారింది. దానికి మరో వర్గంకి చెందిన కొందరు చేసిన కుట్రలో రాజబాబుని బలిపశువుని చేసారని విమర్శలు వచ్చాయి. రాజబాబుని కాదని మరో వ్యకికి టికెట్ ఇప్పించేందుకు అప్పటికే పవన్ కళ్యాణ్ వద్ద టికెట్ భరోసా పొందిన రాజబాబుని చూసి వ్యతిరేక వర్గం కుట్ర చేయటంతో రాజబాబు చేయని తప్పుకు దోషిగా మిగిలారు. వారి మాటలను నమ్మి మరో పార్టీకి టిక్కెట్ కేటాయించడంతో రాజబాబు తీవ్ర ఆవేదనకు గుర య్యారు. దీనితో మనస్తాపానికి గురైన శెట్టిబత్తుల రాజబాబు కన్నీటి పర్యతమై జనసేన పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని పవన్ కళ్యాణ్‌కి పంపుతున్నట్లు చెప్పారు.

చంద్రబాబుని విమర్శించే హక్కు వనితకు లేదు

విశాలాంధ్ర-దేవరపల్లి : రాష్ట్రహోం శాఖ మంత్రి తానేటి వనితకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును విమర్శించే నైతిక హక్కు లేదని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ డి సువర్ణ రాజు పేర్కొన్నారు దేవరపల్లిలో బుధవారం సాయంత్రం జనసేన పార్టీ స్తూపం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూంమంత్రి తానేటి వనిత కు రాజకీయ బిక్ష పెట్టింది నారా చంద్రబాబు నాయుడు దేనిని ఆయన అన్నారు మంత్రి తానేటి వనిత తన స్థాయిని మరిచి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయటం విడ్డూరంగా ఉందని అన్నారు వాలంటీర్ వ్యవస్థ పై రాష్ట్రంలో అనేక విమర్శలు వచ్చాయని అయినా వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లు అడ్డుపెట్టుకుని అరాచకాలు సృష్టిస్తుంది అన్నారు రాబోవు లోక్సభ అసెంబ్లీ ఎన్నికల్లో వాలంటీర్లు అడ్డుపెట్టుకొని ఎన్నికల్లో గెలవటానికి చేస్తున్న ప్రయత్నాలను ఎన్నికల కమిషన్ అడ్డుకుందని ఆయన అన్నారు ఈ విషయంలో ఎన్డీఏ కూటమికి సంబంధం లేదని అన్నారు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి వృద్ధాప్య పెన్షన్లు 3000 రూపాయలు చేస్తానని ప్రకటించారని ఆయన గుర్తు చేశారు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 275 రూపాయలు మాత్రమే పెంచారని3 వేల రూపాయలు చేయలేదని అన్నారు ఈ విధంగా ప్రతి లబ్ధిదారునికి వేలాది రూపాయలు బాకీ పడ్డారని అన్నారు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే పెన్షన్లను 4వేల రూపాయలు చేస్తామని ఎన్డీఏ అధిష్టానం వర్గం ప్రకటించిందని సువర్ణ రాజు గుర్తు చేశారు వృద్ధులకు పెన్షన్లు పంపిణీ విషయంలో ప్రభుత్వం అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందని తమ అసమర్థతను ప్రతిపక్షాలపై నెట్టటం విడ్డూరంగా ఉందని అన్నారు వాలంటరీ వ్యవస్థ అమలులో లేని రాష్ట్రాలలో వృద్ధాప్య పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందా అని ప్రశ్నించారు నాలుగవ తేదీ సాయంత్రం నల్లజర్ల లో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సభను విజయంతో చేయాలని సువర్ణ రాజు కోరారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరిలు సమిష్టిగా ఎన్డీఏ అభ్యర్థులు విజయానికి కృషి చేస్తున్నారని అన్నారు తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన త్యాగ ఫలితమే ఎన్డీఏ కూటమి ఏర్పడడానికి ప్రధాన కారణమైందని అన్నారు నల్లజర్ల సభను విజయవంతం చేయటానికి తెలుగుదేశం బిజెపి జనసేన వీర మహిళలు కృషి చేస్తున్నారని సువర్ణ రాజు తెలిపారు గోపాలపురం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు రాజమహేంద్రవరం లోక్సభ నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరులను భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని సువర్ణ రాజు వెల్లడించారు ఈ విలేకరుల సమావేశంలో జనసేన నేతలు చప్పట్టి శివ నాగ ప్రసాద్ జాజిమొగ్గల శ్రీనివాస్ అడబాల మణికంత పోలుమాటి నాని తదితరులు పాల్గొన్నారు

పింఛన్‌ల పంపిణీని పర్యవేక్షించిన కమిషనర్

విశాలాంధ్ర - కాకినాడ : సచివాలయాల్లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ ప్రక్రియను నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు బుధవారం పరిశీలించారు. స్థానిక రామారావు పేట, గాంధీనగర్, మెయిన్‌రోడ్డు, దుగ్గిరాల వారి వీధి, పగోడా మున్సిపల్ స్కూలు తదితర ప్రాంతాల్లోని సచివాలయాలను కమిషనర్ సందర్శించారు. పింఛన్‌దారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పింఛన్‌లు అందజేయాలని, ఆమేరకు ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పింఛన్‌లు అందజేస్తున్న తీరును పర్యవేక్షించి సూచనలిచ్చారు.